క్లుప్తంగా

సర్టిఫికెట్ల పరిశీలన



సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న సిబ్బంది

ఖమ్మం సహకారనగర్: 2025–26వ విద్యా సంవత్సరంలో దోస్త్ ద్వారా డిగ్రీ మొదటి, రెండో విడతలో సీట్లు పొందిన విద్యార్థుల సర్టిఫికెట్లు శనివారం పరిశీలించినట్లు ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా తెలిపారు. మూడో విడతలో సీట్లు పొందిన విద్యార్థులకు జూలై 1 వరకు గడువు ఉందని, సకాలంలో సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకావాలన్నారు.

నేడు సినీ సంగీత విభావరి



మాట్లాడుతున్న మాధవరావు

ఖమ్మంగాంధీచౌక్: సూపర్ సింగర్స్ సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు స్వర సుధ మ్యూజిక్ యూనిట్ అధ్యక్షులు కె.మాధవరావు అన్నారు. ఈ మేరకు కార్యక్రమ నిర్వహణపై శనివారం సంస్థ యూనిట్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. స్వర సుధ మ్యూజిక్ యూనిట్ 33వ వార్షికోత్సవం సందర్భంగా ఈ విభావరిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంగీత ప్రియులు, గాయనీగాయకులు, కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మ్యూజిక్ యూనిట్ ఉపాధ్యక్షులు వీవీ రెడ్డి, కోశాధికారి పీజే వినయ్‌కుమార్, వేదిక పర్యవేక్షకులు పిన్నెల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి గురుపౌర్ణమి వేడుకలు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని త్రీటౌన్ హర్కారాబావి రోడ్ రంగనాయకుల గుట్టపై ఉన్న శ్రీ కృష్ణ సాయి ఆశ్రమంలో సోమవారం నుంచి జూలై 10 వరకు గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ చైర్మన్ లగడపాటి రామారావు తెలిపారు. ఈ మేరకు శనివారం గురుపౌర్ణమి వేడుకల నిర్వహణపై ఆశ్రమ కమిటీ, నిర్వహణ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామారావు మాట్లాడుతూ.. ఆశ్రమం 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఏకాదశి దీక్షలు, మాలధారణ, హోమాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఆశ్రమ కమిటీ ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి నాగమణి, ప్రతినిధులు చౌడవరపు మధుసూదన్‌రావు, గ్రందె మోహన్‌రావు, నరహరి రమేష్‌కుమార్, పుల్లఖండం వెంకటరామారావు, కేతేపల్లి సంజయ్, మార్త నర్సింహారావు, బిజినేపల్లి సుదర్శన్ గుప్తా, రమణ, శ్రీకాంత్, సరాబు రమేష్, స్వరాజ్యలక్ష్మి, కృష్ణకుమారి, కృష్ణారావు, మురళి పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: జులై 6న ఖమ్మం సెయింట్ మేరీస్ హైస్కూల్ జరిగే సీపీఐ నగర మహాసభను జయప్రదం చేయాలని పార్టీ నగర కార్యదర్శి ఎస్‌కె.జానిమియా కోరారు. ఈ మేరకు శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బీజీ క్లైమెంట్, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, నాయకులు యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, వరదా నర్సింహారావు, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	మా (హిందీ)
వినోద	ఎఫ్ 1
సాయిరాం	మార్గన్
ఆదిత్య	కన్నప్ప
శ్రీనివాస	కుబేర

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	32	బచ్చలికూర	4
వంకాయ	36		20
బెండకాయ	46	పాలకూర	3
పచ్చిమిర్చి	40		20
కాకర	46	చుక్కకూర	3
బీర	36		20
దొండ	34	తోటకూర	4
పొట్లకాయ	46		20
చిక్కుడు	60	గోంగూర	3
గోరుచిక్కుడు	36		20
క్యాబేజీ	26	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	40		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	36		30
క్యారెట్	46	పుదీన	1
క్యాప్సికం	86		20
బీట్‌రూట్	36	-ఖమ్మం వ్యవసాయం	

ఇక సైఫన్ పద్ధతిలో..

కేఎంసీకి పాలేరు నుంచి నిలిచిన నీటి సరఫరా

- గొల్లగూడెం ఆనకట్ట నుంచి నీరు దిగువకు విడుదల
- దానవాయిగూడెం ఫిల్టర్‌బెడ్ వద్ద నీటి నిల్వలు తగ్గకుండా చర్యలు



దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ వద్ద లీకేజీలకు మరమ్మతులు చేయిస్తున్న అధికారులు

గొల్లగూడెం ఆనకట్ట నుంచి సైఫన్ పద్ధతిలో నీటిని మున్నేరులోకి తీసుకుంటున్న దృశ్యం



ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీలో తాగునీటి సరఫరాకు ప్రధాన నీటి వనరుగా మున్నేరుతో పాటు పాలేరు రిజర్వాయర్ ఉంటుంది. మున్నేరు నుంచి దానవాయిగూడెం ఫిల్టర్‌బెడ్ వద్ద నీటిని తీసుకొని ఫిల్టర్ చేసి సరఫరా చేస్తుంటారు. మున్నేరులో నీటి లభ్యతకాని సమయంలో పాలేరు రిజర్వాయర్ నుండి నీటిని తీసుకుంటుంటారు. కానీ ప్రస్తుతం పాలేరు నుండి నీరు రాకపోవడంతో దానవాయిగూడెం వద్ద నీటి నిల్వలు తగ్గుముఖం పట్టాయి. దీంతో నగర ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలకు ఉపక్రమించారు. మరో 20 రోజుల పాటు పాలేరు రిజర్వాయర్ నుండి నీరు వచ్చే పరిస్థితి లేకపోవడంతో మున్నేరు ఎగుభాగంలో గొల్లగూడెం వద్ద ఉన్న ఆనకట్ట నుండి నీటిని తీసుకుంటున్నారు. పబ్లిక్‌హెల్త్ అధికారులు అప్రమత్తమయ్యి మున్నేరు ఎగువన ఉన్న నీటిని తీసుకుంటున్నారు. ఇందుకోసం సైఫన్ (యూ ఆకారం పైపులు) పద్ధతిని వినియోగిస్తున్నారు.

పాలేరు నుంచి సరఫరా బంద్..

వర్షాలు లేకపోవడంతో ప్రస్తుతానికి మున్నేరుకు నీటిని పాలేరు నుంచే సరఫరా తరలిస్తున్నారు. పాలేరు గ్రిడ్ నుండి 35 ఎంఎల్‌డీ, దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ నుండి 40 ఎంఎల్‌డీ నీటిని నేరుగా కేఎంసీలోని ఓవర్‌హెడ్ ట్యాంక్‌లకు తరలించి తాగునీటిని నగర ప్రజలకు సరఫరా చేస్తున్నారు. పాలేరు వద్ద అండర్ టన్నెల్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో మున్నేరుకు పాలేరు రిజర్వాయర్ నుండి నీటి సరఫరాను అధికారులు 15 రోజులు నుంచి నిలిపివేశారు. పాలేరు నుండి నీరు రాకపోవడంతో తాగునీటి సరఫరాకు అధికారులు ప్రత్యామ్నాయ పద్ధతులను ఎంచుకున్నారు

లీకేజీలకు మరమ్మతులు..

దానవాయిగూడెం వద్ద దశాబ్దాల క్రితం రాతి కట్టడంతో నిర్మించిన ఆనకట్టకు లీకేజీలు ఏర్పడ్డాయి. దీంతో ఫిల్టర్ బెడ్ వద్ద మున్నేరులో నీటి నిల్వలు తగ్గడానికి ప్రధాన కారణంగా అధికారులు గుర్తించారు. దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ వద్ద మున్నేరులో నీరు వృథా కాకుండా అధికారులు లీకేజీలకు మరమ్మతులు చేపట్టారు. ఎగువ నుండి వచ్చే నీటిని వృథాగా పోకుండా చూస్తున్నారు.

'సైఫన్' సాధారణమైనదైనా.. ఎక్కువ ప్రభావం

గొల్లగూడెం వద్ద మున్నేరుపై నిర్మించిన ఆనకట్ట ఉన్న నీటి నిల్వల నుంచి నీరును దిగువకు తీసుకుంటున్నారు. ఆనకట్ట నుంచి నీటిని తీసుకునేందుకు అధికారులు నూతన పద్ధతిని అవలంభిస్తున్నారు. ఎలాంటి మోటార్లు, ఇంజన్లు ఏర్పాటు చేయకుండానే పైపులను వినియోగించి సైఫన్ పద్ధతిలో నీటిని దిగువకు తీసుకుంటున్నారు. సైఫన్ వాటర్ సిస్టమ్ అనేది ఒక సాధారణమైనది అయినా.. చాలా ప్రభావవంతమైన పద్ధతి. ఇది పంపులు, బాహ్య శక్తి అవసరం లేకుండా నీటిని ఒక ప్రదేశం నుండి మరోప్రదేశానికి తరలిస్తుంది. సైఫన్ అనేది సాధారణంగా తలకిందులుగా ఉన్న 'యూ' ఆకారపు గొట్టం (పైపు), ట్యూబ్‌లను వినియోగిస్తున్నారు. దీనిలో ఒక చివర ఆనకట్టలోని నీటిలో ఉంచి, మరొక చివర నీరు దిగువకు వెళ్లేలా ఉంచి, 10 నుండి 15 పైపులను వినియోగించి ఆనకట్ట నుండి మున్నేరు దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ వద్ద నీటి నిల్వలు పెరుగుతున్నాయి.

తాగునీటికి ఇబ్బంది లేదు..

పాలేరు నుండి మున్నేరుకు నీరు రావడం లేదు. ప్రత్యామ్నాయంగా గొల్లగూడెం ఆనకట్ట నుండి నీటిని తీసుకుంటున్నాం. రోజుకు ఖమ్మం నగరంలో 70 ఎంఎల్‌డీల నీరు అవసరం ఉంది. గొల్లగూడెం ఆనకట్ట నుండి మున్నేరులోకి సైఫన్ విధానంలో నీరును తీసుకుంటున్నాం. 40 ఎంఎల్‌డీల నీటిని మున్నేరు నుండి సరఫరా చేస్తున్నాం

– వి.రంజిత్, ఈఈ, పబ్లిక్‌హెల్త్

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి



నేలకొండపల్లి: పాఠశాల ఆవరణను పరిశీలిస్తున్న ఎంపీడీఓ, అధికారులు



తిరుమలాయపాలెం: నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న తహసీల్దార్ విల్సన్

నేలకొండపల్లి: ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న భోజనంలో నాణ్యతాప్రమాణాలు పాటించాల్సిందేనని ఎంపీడీఓ యం.యర్రయ్య అన్నారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. పాఠశాల ఆవరణలో గడ్డి లేకుండా శుభ్రం చేయించాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఆదేశించారు. పూల మొక్కలు ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాలలు ఉండాలన్నారు. హెచ్ఎం తొర్తి గురవయ్య, ఉపాధ్యాయులు నాగుల్‌మీరా, పంచాయతీ కార్యదర్శి రామారావు, అంగన్‌వాడీ టీచర్ సుజాత ఉన్నారు.

హాస్టళ్ల తనిఖీ

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లను శనివారం తహసీల్దార్ విల్సన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్టీ, ఎస్సీ బాలుర, బీసీ బాలికల హాస్టళ్లను తనిఖీ చేసి రికార్డులు, సరఫరా అవుతున్న బియ్యం, ఇతర నిత్యావసరాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న దుస్తులు, పాఠ్య, నోట్ పుస్తకాలు తదితర విషయాలపై వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ బాలికల హాస్టళ్లలో విద్యార్థినిలకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు లక్ష్మణ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..



పరామర్శిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న సాక్షి టీవీ కెమెరామెన్ గడ్డం సతీష్‌ను శనివారం టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) బాధ్యులు పరామర్శించారు. అదే విధంగా నమస్తే తెలంగాణ ఫొటోగ్రాఫర్ బండారు మహేష్ మాతృమూర్తి రమణ మృతి చెందటంపై మహేష్‌ను పరామర్శించారు. అదే విధంగా టీవీ యాంకర్ స్వేచ్ఛ మృతికి సంతాపంగా ప్రెస్‌క్లబ్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, గుద్దేటి రమేష్, తిరుపతిరావు, ఈశ్వరి, సాక్షి టీవీ ప్రతినిధి మహేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, యాంకర్ స్వేచ్ఛ మృతిపై టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం జెడ్పీ సెంటర్‌లో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నేతలు ఖదీర్, వెంకటేశ్వర్లు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

'విజ్ఞానదర్శిని' కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన జిల్లా నూతన కార్యవర్గం

ఖమ్మంఅర్బన్: తెలంగాణ విజ్ఞానదర్శిని సంస్థ జిల్లా చాప్టర్ నూతన కార్యవర్గాన్ని రాష్ట్రస్థాయి సమావేశంలో ఎన్నుకున్నారు. శనివారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.రమేష్, రాష్ట్ర అధ్యక్షుడు బొల్లి ఆదాం రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా బి.వేదన, ఉపాధ్యక్షుడిగా బి.హనుమ, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు దంతెనపల్లి, సహాయ కార్యదర్శిగా హ్యాండ్‌రైటింగ్ హుస్సేన్, కోశాధికారిగా బి.ప్రీతమ్ నియమితులయ్యారు. సంస్థ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

పేదలకు ఆర్థిక తోడ్పాటు



లబ్ధిదారులతో దయాకర్‌రెడ్డి, తదితరులు

ఖమ్మంమయూరిసెంటర్/ కూసుమంచి: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాహకం కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని అయినప్పటికీ వాటిని సరిచేసుకుంటూ ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. ఖమ్మం, కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 72 మందికి రూ.21.53 లక్షలు, తిరుమలాయపాలెం మండలానికి చెందిన 70 మంది లబ్ధిదారులకు రూ.24.46 లక్షలు, కూసుమంచి మండలానికి చెందిన 79 మంది లబ్ధిదారులకు రూ.25.02లక్షలు విలువైన చెక్కుల పంపిణీ చేశారు.

ల్యాప్‌టాప్ బహూకరణ



ల్యాప్‌టాప్ అందజేస్తున్న కలెక్టర్ అనుదీప్

ఖమ్మం సహకారనగర్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో 996 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించిన ఇందురి రష్మితకు ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బహూకరించిన ల్యాప్‌టాప్‌ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందించారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందించారు. అనంతరం విద్యార్థిని అదనపు కలెక్టర్ శ్రీజ, కెఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి ఘనంగా సన్మానించారు. ఎన్ఆర్ఐ ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శిగా లాలూ ప్రసాద్



నియామకపత్రం అందుకుంటున్న లాలూప్రసాద్

కూసుమంచి: సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని ధర్మాతండాకు చెందిన జర్పుల లాలూ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన నియామకంపై మండల వ్యవస్థాపకులు తేజావత్ భాస్కర్‌నాయక్, ఉత్సవాల కమిటీ కోఆర్డినేటర్ జర్పుల భద్రూనాయక్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థుల సంక్షేమం మరచిన పాలకులు



మాట్లాడుతున్న రామకృష్ణ

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వాలు వసతి గృహ విద్యార్థుల సంక్షేమం మరిచాయని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ అన్నారు. స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో శనివారం నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కనీస, మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివ, వంశి, జిల్లా నాయకులు గోపి, రాహుల్, ప్రభాస్, నవీన్, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

రైతులు అప్రమత్తంగా ఉండాలి



పొలంబాటలో మాట్లాడుతున్న ఏఈ ప్రభాకర్

ఖమ్మంరూరల్: వర్షాకాలం సీజన్ ప్రారంభమయినందున పొలాల్లో తెగిపడిన విద్యుత్ తీగలతో రైతులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్‌క్రాస్ సబ్‌స్టేషన్ ఏఈ ప్రభాకర్‌రావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని గుదిమళ్లలో విద్యుత్‌శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆదివారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫీజు పోతే విద్యుత్ అధికారులకు తెలపాలని, మోటార్లకు అమర్చే కెపాసిటర్లతో ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. విద్యుత్‌ను దుబారా చేయకుండా ఆదా చేయాలని, సకాలంలో బకాయిలు చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ జాకీరు, వెంకట్‌రామ్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పీవీ



నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఆద్యుడని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. పీవీ జయంతి సందర్భంగా శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పీవీ బహుభాషా కోవిదుడని, దక్షిణాది నుంచి ప్రధాని పదవిని అధిష్ఠించిన మొదటి వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షుడు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్‌టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, రాష్ట్ర యువజన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీకుమార్, నగర ఓబీసీ సెల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు ఉన్నారు.

డిగ్రీ ఫలితాల్లో ప్రతిభ

నేలకొండపల్లి: కాకతీయ విశ్వ విద్యాలయం ప్రకటించిన డిగ్రీ ఆరో సెమిస్టర్ వార్షిక పరీక్ష ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ కాలేజీ విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ డాక్టర్.ఆలేటి పరంజ్యోతి అన్నారు. ఈ మేరకు ప్రతిభ చూపిన విద్యార్థులను శనివారం అభినందించారు. బీజెడ్సీలో భూక్యా వెన్నెల 8.10, బీఏలో తేజావత్ నవ్య 7.64, బీఎస్సీ కె.ఈశ్వరచారీ 7.54, బీకాంలో మర్రి అఖిల 7.10, తృతీయ సంవత్సరం ఆరో సెమిస్టర్‌లో బీఎస్సీ (బీజెడ్సీ) లో కె.సాయి హితేష్, 8.48, బీఎస్సీలో కె.ఈశ్వరచారీ 8.29, బీఏ లో తేజావత్ నవ్య 8.00, బీకాంలో గుగులోత్ నితీశ 7.57 పాయింట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

డీవీ కృష్ణయ్య జీవితం ఆదర్శం

ఖమ్మంఅర్బన్: శ్రామిక హక్కుల పోరాటాలకు అంకితమై జీవితాన్ని త్యాగం చేసిన సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి డీవీ కృష్ణయ్య ఆదర్శమని టీయూసీఐ జిల్లా కార్యదర్శి జి.రామయ్య అన్నారు. శనివారం కృష్ణయ్య వర్ధంతి సందర్భంగా టీయూసీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ఇండస్ట్రీయల్ ఏరియాలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. నగర అధ్యక్షుడు ములకలపల్లి లక్ష్మీనారాయణ, కార్యదర్శి శ్రీనివాస్, బొమ్మకంటి రమేష్, వీరన్న, శ్రీను, సిల్వరాజు వీరన్న, శంకర్, భద్రం, రమేష్, రవి, తిరుపయ్య, దాసు ఉన్నారు.

వితరణ



బ్యాగులు అందజేస్తున్న లీలాప్రసాద్

నేలకొండపల్లి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతీ ఒక్కరు భాగస్వామ్యులు కావాలని చెరుకు అభివృద్ధి మండలి (సీడీసీ) మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్ పిలుపునిచ్చారు. మండలంలోని మండ్రాజుపల్లిలో లీలాప్రసాద్ మనవరాలి పుట్టినరోజు సందర్భంగా శనివారం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు బ్యాగులు, కుర్చీలను వితరణగా అందించారు. మాజీ సర్పంచ్ నెల్లూరి అనురాధ, హెచ్ఎం తొర్తి గురవయ్య, ఉపాధ్యాయులు నాగుల్‌మీరా, అంగన్‌వాడీ టీచర్ సుజాత, నవ్య తదితరులు పాల్గొన్నారు.

'అనర్హులకు ఇళ్ల కేటాయింపు'

ఖమ్మం మామిళ్లగూడెం: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు చేయకుండా ఇందిరమ్మ కమిటీలు అపహాస్యం చేస్తున్నాయని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు. శనివారం ఖమ్మంలో జరిగిన వన్, టూ టౌన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అనర్హులకి కేటాయించిన లిస్టులను అధికారులకి విన్నవించినప్పటికీ సర్వే నిర్వహించి పేర్లు తొలగించలేదన్నారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య పనులు, దోమల మందు పిచికారీ, డ్రెయినేజీలపై జాగ్రత్తలు తీసుకోవాలని, వీటిపై రాబోయే రోజుల్లో ఆందోళనకు సిద్ధమవుతున్నట్టు వెల్లడించారు. నాయకులు ఝాన్సీ, శ్రీను, శోభ, నాగయ్య, లక్ష్మీనారాయణ, లెనిన్, సత్తార్, ధరణి కృష్ణ, వెంకన్న, జాస్మిన్, వనిత ఉన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం నగరంలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణామాచారి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సమస్యలపై సబ్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మంలో విద్య వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతుందని, ఫీజులు నియంత్రణ లేకుండా పోయిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలు నర్సరీ విద్యార్థికి 70 నుంచి 80 వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని, బుక్స్, డ్రెస్స్ అని అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. లింగనబోయిన పుల్లారావు, గద్దె వెంకటరామయ్య, నాగయ్య, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ, మోడేపల్లి వెంకటాచారి, ఎనుముల రాము యాదవ్, బయ్యారపు నరేంద్ర, లాయర్ చారి పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై యువత పోరాడాలి

ఖమ్మం మామిళ్లగూడెం: డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు యువత పోరాడాలని ప్రముఖ న్యూరో సర్జన్ కె.జగదీష్ బాబు అన్నారు. శనివారం ఖమ్మం రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా జనరల్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్‌సింగ్ అధ్యక్షతన నిర్వహించారు. కౌన్సిల్‌కు హాజరైన ప్రతినిధులు యువజన అమరవీరులకు సంతాప తీర్మానాన్ని జిల్లా కార్యదర్శి ఎస్‌వి.రాకేశ్ ప్రవేశ పెట్టారు. అనంతరం డాక్టర్ కె.జగదీష్ బాబు మాట్లాడుతూ.. యువత సామాజిక సేవ భావాలను సమాజ మార్పుకొనే ఆశయాలను కలిగి ఉండాలన్నారు. పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి వి.అజయ్ మాట్లాడుతూ... జులై 27న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పీవైఎల్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సీవై.పుల్లయ్య, జిల్లా కార్యదర్శి ఎస్‌వి.రాకేష్, ఉపాధ్యక్షుడు కూసుమోహన్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి చిక్కుల భరత్, జిల్లా కోశాధికారి అరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వశక్తితో ఎదగాలి

నేలకొండపల్లి: ఉచిత కంప్యూటర్ శిక్షణతో యువత, విద్యార్థులు స్వశక్తితో ఎదగాలని నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎల్.వెంకటేశ్వరరావు సూచించారు. మండల కేంద్రంలోని నూతక్కి గంగాధర్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడో విడత ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. తొలుత రెండు విడత శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, కార్యదర్శి కేవీ.రెడ్డి, వైస్ చైర్మన్ రచ్చా నరసింహారావు, చెరువు నరసింహారావు, కొంగర నారాయణరావు, దండా సూర్యనారాయణ, శ్రీనివాసరావు, గుత్తా లక్ష్మినర్సయ్య, భూక్యా కృష్ణ, జమాల్‌పాషా, కోదండరామారావు, అబ్దుల్‌నబీ, నాగేశ్వరరావు ఉన్నారు.

పరిహారం ఇవ్వకుంటే ఆందోళన తప్పదు



మాట్లాడుతున్న కోటేశ్వరరావు

ఖమ్మం మామిళ్లగూడెం: భూములు తీసుకుంటూ పరిహారం ఇవ్వకుండా పనులు చేపట్టడమంటే రాజ్యాంగాన్ని తాకట్టు పెట్టడమేనని, బాధితుల కోసం ఆందోళన చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరించారు. శనివారం ఖమ్మం 29, 30 డివిజన్‌లో మున్నేరు నిర్వాసితులను కలిశారు. ఈ సందర్భంగా బాధితుల నుంచి విజ్ఞాన పత్రాలను స్వీకరించారు. వరదలతో గతేడాది సర్వస్వం కోల్పోయిన నేటి వరకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందలేదని బాధితులు విన్నవించుకున్నారు. మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల వందలాది ఎకరాల భూములు కోల్పోతున్న వాటికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం మైసమ్మ గుడి వద్ద గ్యాస్ గోడౌన్ పక్కన ఉన్న భూసేకరణ ప్రాంతాన్ని బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దార్ల మల్లీశ్వరీ, అల్లిక అంజయ్య, ఆర్‌వీఎస్ యాదవ్, మందడపు సుబ్బారావు, గడీల నరేష్, మృత్యుంజయరావు, రజినీరెడ్డి, మనీ, రుద్రగాని మాధవ్, రవీందర్, యుగేందర్, శ్రీకాంత్, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.